తెలుగు శాఖ
సెయింట్ జోసఫ్స్ డిగ్రీ కళాశాల
సుంకేసుల రోడ్డు, కర్నూలు - 518004.
(www.sjcknl.edu.in)
(Affiliated to Rayalaseema University, Kurnool, A.P.)

---

# మాతృభాషా దినోత్సవపోటీల విజేతలు

కర్నూలు కె . వి . ఆర్ . ప్రభుత్వ మహిళా కళాశాల తెలుగు విభాగము వారు ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాతృభాషా వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు అనేక పోటీలను నిర్వహించారు. సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తెలుగుఅధ్యాపకుల పర్యవేక్షణలో అన్ని విభాగాల పోటీలలో పాల్గొన్నారు.

2020 ఫిబ్రవరి 23 శనివారము వక్తృత్వ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించారు . వక్తృత్వ పోటీలో కె. మణిసందీప్ మొదటి స్థానం; బి. తరుణి ద్వితీయస్థానం ; ఎ.ప్రత్యూష తృతీయ స్థానములో నిలిచారు. వ్యాసరచన పోటీలో జి . సాయి నిఖి ల్ మొదటి స్థానంలో నిలిచాడు . ఫిబ్రవరి 24 ఆదివారము చిత్రలేఖనం; రంగోలి పోటీలు నిర్వహించారు . చిత్రలేఖనం పోటీలో ఎం. మల్లిక ద్వితీయ స్థానము జి . సాయి నిఖిల్ తృతీయ స్థానములో నిలిచారు . ఫిబ్రవరి 25 సోమవారము కవితలు ; పద్యాలపోటీ నిర్వహించారు . కవితల పోటీ లో జి . షాలిని ప్రథమస్థానము ; ఎ . ప్రత్యూష ద్వితీయ స్థానము; కె. మణిసందీప్ తృతీయ స్థానములోనిలిచారు. పద్యాల పోటీ లో శ్రీనిత్య ప్రథమ స్థానము; బి.మాధవి తృతీయ స్థానములో నిలిచారు . మొత్తం 18 బహుమతులలో 12 బహుమతులు మాకళాశాల విద్యార్థులు గెలుచుకున్నారు .ఫిబ్రవరి 26 బుధవారం కర్నూలు కె . వి . ఆర్ . ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో విజేతలైన మాకళాశాల విద్యార్థినీ విద్యార్థులు బహుమతులు స్వీకరించారు.మాకళాశాల ప్రిన్సిపాల్ మేడమ్ గారు విజేతలైన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

## కార్యక్రమమువల్లప్రయోజనాలు:

1. విద్యార్థులలో పోటీతత్వము  అలవడుతుంది.
2. వేదికలపై  ధైర్యంగా మాట్లాడ గలుగుతారు.
3. తెలుగుభాషపై మంచిపట్టు దొరుకుతుంది.
4. విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించ గలుగుతారు.
5. విద్యార్థులు తమ లోపాలను గుర్తించి నైపుణ్యాన్ని మెరుగు పరచుకుంటారు.

## మాతృభాషాదినోత్సవపోటీలచిత్రాలు




TOPIC
26.02.2020 15:52


26.02.2020 14:33